## :: "సుందరకాండ పఠనం" - కార్యక్రమం ప్రారంభంలో ::

## :: శ్రీ అన్నమాచార్య సంకీర్తన - 21.06.2021 ::

**01.** పల్లవి : ఓవో రాకాసులాల వొద్దు సుండి వైరము ।
దేవుని శరణనరో తెలుసుకోరో ॥ ॥ ఓవో ॥

**02.** చరణం : జగములో రాముఁడై జనియించె విష్ణుఁడదె ।
అగపడి లక్ష్మి సీతయై పుట్టెను ।
తగు శేష చక్ర శంఖ దైవ సాధనములెల్ల ।
జిగి లక్ష్మణ భరతాంచిత శత్రుఘ్నులైరి ॥ ॥ ఓవో ॥

**03.** చరణం : సురలు వానరులైరి సూర్యుఁడు సుగ్రీవుఁడు ।
మరిగిఁ రుద్రుఁడే హనుమంతుఁడాయను ।
సరుస బ్రహ్మదేవుఁడు జాంబవంతుఁడైనాఁడు ।
వెరవరి నలుఁడే విశ్వకర్మ సుండి ॥ ॥ ఓవో ॥

**04.** చరణం : కట్టిరి సేతువపుడె ఘనులెల్ల దాఁటిరి ।
ముట్టిరి లంకా నగరము నీ దళము ।
యిట్టె శ్రీ వేంకటేశుఁ డితఁడై రావణుఁ జంపె ।
వొట్టుక వరము లిచ్చీ నొనర దాసులకు ॥ ॥ ఓవో ॥

\- \- \-

## :: "సుందరకాండ పఠనం" – కార్యక్రమం ముగింపులో ::

## :: శ్రీ హనుమ సంకీర్తనమ్ - 21.06.2021 ::

**01.** పల్లవి : శ్రీ హనుమాన్ జయ హనుమాన్ ।
జయ జయ కపివర బహుబలవాన్ ॥ ॥ శ్రీ హనుమాన్ ॥

**02.** చరణం : అమిత పరాక్రమ మారుతినామా ।
అజిత మహాకృతి అతి సుఖధామా ॥ ॥ శ్రీ హనుమాన్ ॥

**03.** చరణం : లక్ష్మణ జీవన కారణ వీరా ।
లంఘిత సాగర శుచిమతి ధీరా ॥ ॥ శ్రీ హనుమాన్ ॥

**04.** చరణం : సుగ్రీవాంగద వందిత పాదా ।
శ్రీరామప్రభు లింగిత దేహా ॥ ॥ శ్రీ హనుమాన్ ॥

**05.** చరణం : సీతాశోక వినాశన చతురా ।
సుందర శుభకర జయంకరా ॥ ॥ శ్రీ హనుమాన్ ॥

**06.** చరణం : భూతప్రేత పిశాచ భయంకరా ।
భూగృహ ధన పశు హితంకరా ॥ ॥ శ్రీ హనుమాన్ ॥

**07.** చరణం : గరుడ క్రోడ నృహింహ హయాస్యా ।
హరిముఖ బహుముఖ పంచముఖా ॥ ॥ శ్రీ హనుమాన్ ॥

**08.** చరణం : శమయ చిరంతన దమయ పురాతన ।
సచ్చిదానందాకృతి భానా ॥ ॥ శ్రీ హనుమాన్ ॥

\- \- \-